తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం అసిఫాబాద్
మంగళవారం
30 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# సద్దుల సంబరం

- అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు
- పువ్వుల పండగతో పులకించిన నేలతల్లి

సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో సోమవారం సాయంత్రం మహిళలు, యువతులు, చిన్నారులు దేవాలయాలు, చెరువులు, కుంటల వద్దకు చేరుకుని ఆడిపాడారు.

– విలేకరుల బృందం (జనంసాక్షి)




వివరాలు 2లో

## స్థానిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29(జనంసాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు జిల్లా స్థాయి అధికారులకు చేశారు. జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 5 జెడ్.పి.టి.సి., 64 ఎం.పి.టి.సి. స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 6 జెడ్.పి.టి.సి., 66 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. అంకిత్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిపిఓ కల్పన, శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సహాయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వాసుమతి, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు హఠాన్మరణం

- పాత్రికేయ రంగానికి తీరని లోటు..
- మానుకోట ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ సంతాపం..



మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (జనం సాక్షి): మహబూబాబాద్ స్థానిక సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు హఠాత్ మరణం పాత్రికేయ వృత్తికి తీరని లోటని మానుకోట ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ తెలిపారు. సోమవారం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చిట్టిబాబు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ "చిట్టిబాబు గారు ప్రజల సమస్యలను ఎల్లప్పుడూ ధైర్యంగా వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు. ఆయన మరణం స్థానిక మీడియా రంగానికి పెద్ద నష్టం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి సంఘం రాష్ట్ర నాయకులు చెంతన్ రామరాజు, లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, గొడుగు శ్రీనివాస్ తో పాటు పలువురు పాత్రికేయులు,వివిధ కుల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. గొర్రె చిట్టిబాబు గారి సేవలను స్మరించుకుంటూ సహచర పాత్రికేయులు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం నూరిపోశారు.

# కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ సంబరాలు


వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో..


ఆత్మకూర్ మండల కేంద్రంలో బతుకమ్మ ఆట


చెన్నారావుపేటలో బతుక్మలతో ఆడబిడ్డలు


గణపురం మండలం నగరంపల్లిలో..


పాలకుర్తిలో బతుకమ్మతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో..


మల్లంపల్లిలో..


నర్సంపేటలో..


మరిపెడలో..


భూపాలపల్లిలో బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


వరంగల్ నగరంలో...


చిట్యాలలో..


నల్లబెల్లిలో..


పెద్దవంగరలో..


వరంగల్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి


భూపల్లిపల్లి ఏరియా సింగరేణి కార్యాలయంలో..


పరకాలలో..


మంగపేటలో..


ములుగు వెంకటాపూర్‌లో..


పరకాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


గుడూరులో..


ఏటూరునాగారంలో..


రామకృష్ణాపూర్‌లో..


బెల్లంపల్లిలో..


కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎస్పీ

## గుండెపోటు నివారణ అంశాలపై అవగాహన




శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఏరియాలోని సింగరేణి ఆర్కే 8 డిస్పెన్సరీలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా డివై సిఎంఒ డాక్టర్ పి రమేష్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ పాల్గొనగా గుండెపోటు నివారణకు సంబంధించిన అంశాలపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు,ప్రజలు అందరూ గుండెపోటు నివారణకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని,ధూమపానం,మద్యపానం అలవాట్లు మానుకోవాలని,ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటు ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శరీర బరువును అదుపులో ఉంచుకోవాలని,రక్తపోటు మధుమేహం వంటి వ్యాధులను నియంత్రణలో పెట్టుకోవాలని,గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా మందులను ప్రతిరోజు వాడుతూ సంబంధిత ఆసుపత్రులలో విధిగా చెకప్ చేసుకుంటూ ఉండాలని తెలియజేశారు. అనంతరం హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు,వ్యాధి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నివారణ చర్యలకు సంబంధించిన కరపత్రాన్ని జిఎం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి,డాక్టర్ సాయి నికిత,డాక్టర్ పింకీ,డిస్పెన్సరీ పిట్ కార్యదర్శి విజయలక్ష్మి మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా ఆకుల భూమయ్య సేవలు అభినందనీయం : వి. సత్యనారాయణ గౌడ్



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 29 (జనంసాక్షి) : తాంశ మండల పరిషత్ ఎంపీడీవో గా ఉద్యోగ విరమణ పొందిన ఆకుల భూమయ్యను మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్ ఎల్ ఏ పాయాల శంకర్ జోగురామన్న, తదితరులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పంచయతీ రాజ్ శాఖలో 40 ఏళ్లుగా అంకితభావంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో అవిశ్రాంతంగా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. తాంశ మండల ప్రజలకే కాకుండా అనేక ప్రాంతాల్లో విధులు నిర్వహించి సమర్థవంతంగా పనిచేశారని అన్నారు. ఎంతో క్రమశిక్షణగా ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చారని ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా కుటుంబ సభ్యులతో ఉండాలని, అదే క్రమంలో సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొట్టే శేఖర్, నిర్మల్ మాజీ కౌన్సిలర్ మేడారం ప్రదీప్, ఈదన్నగారి రాజేశ్వర్. ఆకుల నర్సయ్య, కులు ఎం. శంకర్, ఎస్ .రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శ



నెరడిగొండ సెప్టెంబర్29 (జనంసాక్షి): మండలంలోని వాగ్దరి గ్రామానికి చెందిన మండల జనంసాక్షి విలేకరి జాదవ్ రామారావు, జాధవ్ భీంరావు ల తమ్ముడు జాదవ్ పరుశురాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ముధోల్ లో గెస్ట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం రోజున ఇట్టి విషయం తెలుసుకొన పీఆర్టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్ నాయక్ బంజారా ధర్మ ప్రచార్ నాయకులు ధర్మసోత్ అంబాజీ విష్ణు జాధవ్ అంబారావు లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బాధితుడి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిక

కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 29 (జనం సాక్షి): మండలంలోని అక్కల్ చెడ గ్రామం, హర్యానాయక్ తండాకి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ముత్యం శ్రీనివాస్, బాదావత్ నరేష్, బాదావత్ రవి, ఇస్లావత్ రాజేందర్, ఇస్లావత్ కిషన్, నూకల సదానందం, భూక్య నవీన్ లు బాదావత్ సంతోష్, పడిదం హరికృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ అధ్యక్షతన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో సోమవారం చేరారు. ఈసందర్భంగా వారికి బిజెపి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీల పై విసుగు చెంది మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయమని గ్రహించి పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్న రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి కీసరి సాంబరాజు, సంకెళ్ల ఉప్పలయ్య, లావుద్య రాజు, రాహుల్, వెంకన్న, గణేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## కుల రహిత సమాజంకై పోరాడుదాం

గంగారం సెప్టెంబర్ 29 (జనం సాక్షి) : జ్యోతిరావు పూలే సత్యశోధక్153 వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా గంగారం మండలం కామారం గ్రామంలో ధార రామస్వామి అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న మాట్లాడుతూ సమస్త సంపదను సృష్టించే శ్రామిక వర్గాలను కులాల వారీగా విభజించిన కుల వ్యవస్థను దానిని కాపాడుతున్న మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మహాత్మ జ్యోతిరావు పూలే.1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ్ ను స్థాపించారు. ఈ సంస్థ ఏర్పాటు కుల నిర్మూలన పోరాటంలో ఒక విప్లవత్మకమైన ముందడుగు సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావం మన దేశంలోనే ఎన్నెన్నో సంస్థలకు పార్టీలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా ఏర్పడి కొనసాగుతున్న కుల వ్యవస్థ దానికి అలంబనగా నిలుస్తున్న చందాన మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పుల్లన్న పిలుపునిచ్చారు.

## 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




భీమదేవరపల్లి సెప్టెంబర్:29(జనం సాక్షి) : గతాన్ని గుర్తు చేసుకుంటూ గురువుల కృషిని స్మరించుకుంటూ సహచరులను మరలా కలుసుకోవడమే లక్ష్యంగా 2002-03 ముల్కనూర్ శ్రీకృష్ణదేవరాయ స్కూల్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒక చోట చేరారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో స్థానిక శ్రీనివాస ఎ/సి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని విద్యార్థులే సన్నాహాలు చేసి విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌కేడీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. కోటేశ్వరరావు హాజరయ్యారు. అదేవిధంగా ఉపాధ్యాయులలో ఏ. నాగేశ్,జి.వీరభద్రయ్య మధు,వి.కుమార్,ఆర్. జనార్దన్,ఎ.శ్రీనివాస్ బి.రాజయ్య,వెంకన్న కె.సదానందం,శంకర్ రెడ్డి,ఎన్.సంపత్ మహిపాల్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే లేడీ టీచర్లు కూడా సమ్మేళనంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ స్కూల్ రోజులను గుర్తుచేసుకుంటూ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులతో ముచ్చటిస్తూ పాత స్నేహితులను కలుసుకుంటూ ఆ రోజులను మరలా ఆస్వాదించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి విజయాలు తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు.మీరు సమాజంలో మంచి స్థానంలో నిలిచి మా పాఠశాల పేరు నిలబెట్టడం గర్వకారణం అని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు గురువులను సన్మానించారు. అందరూ కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఫోటోలు దిగారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలు జరిపి స్నేహబంధాన్ని కొనసాగించాలని నిర్ణయించారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

ఎంపీడీవో పసరగొండ రవి



నల్లబెల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి): ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని మండల ప్రజలు, నాయకులు పాటించాలని ఎంపీడీవో పసరగొండ రవి అన్నారు. రెండవ సాధారణ స్థానిక ఎన్నికలు 2025 సందర్భంగా పార్టీలకు సంబంధించిన బ్యానర్లను బతుకమ్మ ఆడే ప్రదేశాలలో, గ్రామాల కూడలిలో ప్రదర్శించరాదన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎస్‌బిఐ వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 29 (జనం సాక్షి): మండలంలోని కోనాపురం గ్రామంలో ఎస్ బిఐ వినియోగదారుల సేవా కేంద్రం (మమత కమ్యూనికేషన్)ను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చెన్నారావుపేట ఎస్ బిఐ బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ బిఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్, కొడగాని రాజవీరు, చెన్నారావుపేట బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, మండల ప్రధాన కార్యదర్శి కీసరి సాంభరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, వీరమల్ల మహేందర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, జూలూరి మనీష్, కొనుకటి నవీన్, ఆవుల సందీప్, శ్రీకాంత్, పడిదం హరికృష్ణ, బానోత్ నరేష్ పాల్గొన్నారు.

## ఈర్ల రాజమ్మ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



గణపురం (జనం సాక్షి): మండలంలోని సీత రాంపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకులుఈర్ల సారయ్య భార్య రాజమ్మ అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం పార్థివ దేహానికి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, భూపాల్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పోలు సాని లక్ష్మీనరసింహారావు. వారి వెంట మాజీ సర్పంచ్ లు రామంచ భద్రయ్య, గంధం ఓదాకర్,, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్,, నాయకులు శివరాత్రి గణేష్, భూపతి కృష్ణ, డా. లక్ష్మీనారాయణ, బొబ్బాల సాంబయ్య, కుమ్మరి రవి,మీనుగు అశోక్ తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు ధర్నా



కాటారం సెప్టెంబర్ 29 (జనం సాక్షి ) కాటారం మండల పార్టీ ఇన్చార్జి జోడు శ్రీనివాసు నో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో అక్రమ అరెస్టు చేశారని నిరసనగా పోలీస్ స్టేషన్ గేట్ ముందు ధర్నా చేశారు. మా నాయకుడిని ఎందుకు రాత్రి అరెస్టు చేశారని అంతా హడావుడి చేయాల్సిన పని ఏమి ఉందని ఆరోపించారు. ఏమైనా కేసులు ఉంటే పోలీస్ స్టేషన్కు పిలువవచ్చు కదా . అని ఆయన భార్య జోడు రమ్య ఆరోపించారు. పండగపూట దసరా సమయంలో కావాలని మా కుటుంబాన్ని అవమానించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లు పోలీస్ డిపార్ట్మెంట్ చేస్తున్నారని ఆరోపించింది. కాటారం పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ కార్యాలయం లాగా ఉందని టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ ఆరోపించారు . కండువాలు వేసుకోవడమే తక్కువ అయిందని అంతకంటే ఎక్కువ పని చేస్తున్నారని తెలిపారు.

## కంఠమహేశ్వర స్వామి పండగకి మాజీ ఎమ్మెల్యే పెద్దిని ఆహ్వానించిన గౌడ కులస్తులు



నర్సంపేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి) : నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 4,5,6 తేదీలలో నిర్వహించనున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని పండుగకి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం ఆహ్వానించిన నట్లు పట్టణ గౌడ సంఘ పెద్దలు మరియు కమిటీ బాధ్యులు. తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, సంఘం పెద్దలు సారయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్. గిరగాని కిరణ్ ,తాళ్లపల్లి చంద్రమౌళి, తాళ్లపల్లి శ్రీను, గాధగోని సాంబయ్య, బొమ్మ గాని కుమారస్వామి, గిరగని చంద్రమౌళి, గండు లింగయ్య పాల్గొన్నారు.

## అధైర్యపడద్దు అండగా మేము ఉన్నాం



మల్లూర్,సెప్టెంబర్29 (జనంసాక్షి) : మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి వెంకట్,మంతెన చిన్నక్క, దేగరి సమ్మయ్య మాదిగ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. రాష్ట్ర తెలంగాణ ఐటీ,పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎడ్లపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి వారికి యాభై కిలోల బియ్యం పంపిణి చేసి, వారికి అధైర్యపడద్దు అండగా మేము ఉన్నాం అని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి సమ్మయ్య ముదిరాజ్, బూత్ కమిటీ ఉపాధ్యక్షులు జనగామ లక్ష్మిరాజు, యూత్ నాయకులు మద్దెల రాజకుమార్, మంతెన సంపత్, అరవింద్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఐకాన్ దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి పంపిణీ



ములుగు/వెంకటాపూర్, (జనం సాక్షి) : నల్లగుంట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అధికారులు జేఎల్ఎం సురేష్ విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది.సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో ఆడపడుచులకు నీరు సౌకర్యం కోసం యూత్ ఐకాన్ దుర్గామాత కమిటీ ముందుకు వచ్చి మంచినీటి పంపిణీ చేయడం జరిగింది. ఆడపడుచులు అందరూ ఆడి పాడి ఆనందిస్తూ నృత్యాలు చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమంలో మంచినీటి పంపిణీ చేసిన యూత్ ఐకాన్ దుర్గామాత కమిటీ సభ్యులకు గ్రామ ఆడపడుచులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేరస్తులకు శిక్షలు పడేలా విధులు నిర్వహించాలి

## నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. శబరిష్



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా శబరిష్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసినందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఆటంకాలు కలిగించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎవరూ కూడా డబ్బులు, మందు, ఇతర వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణ పైన నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బీ డిఎస్పీ కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సిఐ ములుగు సురేష్, సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, మరియు ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ కలెక్టర్‌గా కొత్తపల్లి కుశీల్ వంశీ

### అభినందనలు తెలిపిన కలెక్టర్ దివాకర్ టిఎస్



**ములుగు ప్రతినిధి సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన కొత్తపల్లి కుశీల్ వంశీ సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన కొత్తపల్లి కుశీల్ వంశీని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం తల్లి, తండ్రి బంధు మిత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెసులుకున్నారు.ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పత్తిపాక వాసికి స్టేట్ బెస్ట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు



**శాయంపేట ,సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ కి జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ వారు ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును సోమవారం రోజు సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో మై గేట్ సీఈవో అనీష్ ఆంటోనీ అందజేశారు. గణేష్ జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలం, వెల్ది ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నట్లు తెలియజేశారు. తను మొదట ప్రైవేట్ అధ్యాపకునిగా కొనసాగి 2014లో ప్రభుత్వ సర్వీసులోకి వచ్చినట్లు చెప్పారు. ఉపాధ్యాయుడు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పాలన్నారు. ఉపాధ్యాయుడు తన సబ్జెక్టును ప్రేమతో విద్యార్థులకు బోధిస్తే వారు కూడా అంతే ప్రేమతో సబ్జెక్టును నేర్చుకుంటారని అన్నారు. అవార్డుని తన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సహాధ్యాపకులకు మరియు విద్యార్థులకి అంకితమిస్తున్నానన్నారు.

## ఎన్నికల కోడ్ అమలు.. నాయకుల విగ్రహాలకు ముసుగులు





**కాళేశ్వరం, సెప్టెంబర్ 30 (జనంసాక్షి ) :** తెలంగాణ ఎన్నికల కమిషన్ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా ఎన్నికల ప్రవర్తన నియమాలు పాటించి సహకరించాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కాళేశ్వరం లో ఉన్న పలువురు నేతల విగ్రహాలకు ముసుగులు తొడిగారు.

## పర్వతగిరి మండలంలో బతుకమ్మ పండగ

**పర్వతగిరి , సెప్టెంబర్ 29 ( జనం సాక్షి ) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వివిధ గ్రామపంచాయతీలలో వడ్లకొండ , చౌటపల్లి , ఏనుగల్లు , చింత నెక్కొండ , దౌలత్ నగర్, కల్లెడ , అన్నారం, బూరుగుమల్ల, రావూరు, అనంతరం గోపనపల్లి , రోళ్లకల్, సోమారం, జామల పురం గ్రామాలలో సోమవారం బతుకమ్మ పండుగను ఘనంగా జరిపారు. సంతోషంగా పాటలు పడుతూ డ్యాన్సులు చేశారు తరువాత ఆ పువ్వుల బతుకమ్మలను చెరువులో వేశారు.

## సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



**తొర్రూరు, సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని నృత్యం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల సంస్కృతి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు మహిళలు ఆనందోత్సవాలలో జరుపుకున్నారని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు బతుకమ్మ పర్వదినం సందర్భంగా రెండేసి చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళ సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, నర్మెటి గజానంద్, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, దొంగరి శంకర్, కుషాల్, జలీల్,మనోహర్, వెలుగు మహేశ్వరి, మహేష్ యాదవ్, మధు, రమేష్ నాయక్ పాల్గొన్నారు,

## నీరుకుళ్లలో కుక్కల బెడదతో హడలి పోతున్న జనం



**ఆత్మకూర్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఉన్న కుక్కల బెడదా ఆ గ్రామ ప్రజలకు సవాలుగా మారింది. కోతుల భయంతో ప్రాణ పదిలంగా నడుచుకుంటున్న గ్రామ వాసులకు కుక్కల బెడదా పెద్ద తలనొప్పిగా మారింది. నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద ఉన్న కోళ్ల ఫారం తో చనిపోయిన కోళ్లను కాల్చాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పక్కన వేయడం వల్ల కుక్కలు వాటిని రోడ్లపైకి తెచ్చి తినడం వల్ల అటు వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారింది. ఎన్నిసార్లు ప్రజలు మొరపెట్టుకున్నా అటు ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే పాపనపోలేదు. పలు వార్త పత్రిక ప్రకటనలో ప్రచురించిన గాని పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్డుపై వెళ్తున్న వాహదారులకు,ఈ కుక్కలవల్ల ఎంతో ప్రమాదం పొంచి ఉంది అని అధికారులకి వార్త పత్రిక ప్రకటనలద్వారా తెలియ జేయడం జరిగింది. అయినప్పటికీ అధికారుల నుంచి ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో అక్కడి ప్రజలు ఎ వైపు నుంచి ప్రమాదం ముంచుకోస్తుందోనని దిగ్ బ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు కోళ్ల ఫారం ల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం



**భీమదేవరపల్లి సెప్టెంబర్:29(జనం సాక్షి) :** స్వస్థ నారి,స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టు డాక్టర్ హర్షిత గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన ఆహారపు అలవాట్లు అనుసరించవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.అలాగే మహిళల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ సనా,డాక్టర్ శిరీష రోగుల కంటి చూపు పరీక్షించి అవసరమైన వారికి కంటి అద్దాల కోసం ప్రిస్క్రిప్షన్ ఇచ్చారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే విటమిన్,ఏ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలని స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య అకస్మిక తనిఖీ చేసి శిబిరం సజావుగా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఆరోగ్య కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలనిఆశా,ఏఎన్ఎంలు మరింత మంది మహిళలను శిబిరాలకు రప్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహ్మాన్,డాక్టర్ రుబీనా స్టాఫ్ నర్స్ నివేదిత ఆఫ్థాల్మిక్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

జనంసాక్షి

# భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వేమనపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేమనపల్లి మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ నేతృత్వంలో వేమనపల్లి మండల ప్రముఖ బిఆర్ఎస్ యువ నాయకుడు ఉప్పలపు సాయి తన 400 మంది అనుచరులతో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఉప్పులపు సాయి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు, యువతకు ఉపాధి, రైతులకు అండగా నిలిచే పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలు పట్ల చూపుతున్న కసరత్తు మాకు స్పష్టంగా కనిపిస్తోందని, అందుకే మేమంతా కాంగ్రెస్ లో చేరి ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకున్నాం అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచారని, రాష్ట్ర పునర్నిర్మాణం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమనిఅన్నారు. వేమనపల్లి మండలంలో కాంగ్రెస్ కేడర్ మరింత బలపడటం సంతోషకరమైన విషయమన్నారు. ఉప్పులపు సాయి, ఆయనతో కలిసి వచ్చిన 400 మంది కార్యకర్తలకు స్వాగతం అన్నారు. వీరంతా పార్టీ శక్తివంతం కావడానికి తోడ్పడతారని నమ్ముతున్నానన్నారు. మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో వేమనపల్లి ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ మాట్లాడుతూ వేమనపల్లి మండలం ఎప్పటి నుండో కాంగ్రెస్ ఆలోచనలకు దగ్గరగా ఉందని, గడచిన కొన్ని సంవత్సరాల్లో బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పుదారులు, ప్రజల సమస్యలను పక్కన



పెట్టడం వలన ఇప్పుడు వారిని ప్రజలు తిరస్కరిస్తున్నారన్నారు. నేడు బిఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడమే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, యువత, మహిళ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతనంగా చేరిన కార్యకర్తలకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. సంఘటనతో వేమనపల్లిలో కాంగ్రెస్ పార్టీ శక్తివంతమైన స్థితికి చేరుకుందని, రాబోయే రోజుల్లో మరిన్ని వలసలు కాంగ్రెస్ వైపు జరగబోతున్నాయని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద, వేమనపల్లి కాంగ్రెస్ పటిష్ట కోటగా మారుతుంది.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావ్



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్29,(జనంసాక్షి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా పూజలు జరిపారు. ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఉదృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళవద్దని కోరారు. గోదావరి నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. శ్రీహరి రావు గారి వెంట నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్, జిల్లా పరిషత్ మాజీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాజన్న వైస్ చైర్మన్ రాజన్న, నాయకులు గాజుల రవికుమార్,తూప్రాన్ సురేష్, ఇంజనీర్ సందీప్, తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నెరడిగొండ సెప్టెంబర్29 (జనంసాక్షి):** చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్వైజర్ సంతోష్ అన్నారు.సోమవారం రోజున మండలంలోని తర్నం కే గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. రోగులను పరీక్షించి గ్రామస్తులందరికీ మందుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి నీరు నిల్వ ఉంచుకోకూడదని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సంతోష్ స్వర్ణలత హెచ్ఈఓ రవీందర్ హెచ్ఏ నరేందర్ వాణి ఏఎన్ఎం గంగామణి శ్యామల ఆశ ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి రిమాండ్

**బోథ్, సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** గంజాయి సాగు చేసి సరఫరా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బోథ్ ఎస్ఐ శ్రీ సాయి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు బోథ్ మండలంలోని డేమ్మీ గ్రామానికి చెందిన సాబ్లే ఈశ్వర్ సింగ్ మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తుండగా సోమవారం పట్టుబడినట్లు తెలిపారు.దాదాపు 500 గ్రాముల గంజాయి, చరవాణి,మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. ఎవరైనా అక్రమంగా గంజాయి సాగుచేసిన విక్రయించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో సిబ్బంది రాహుల్ పాల్గొన్నారు.

## దసరా పండుగ సెలవును మార్చాలని వినతి



**శ్రీరాంపూర్( జనంసాక్షి):** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటి యుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలోని అధికారులకు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున వచ్చిన దసరా పండుగ పిహెచ్డిని అక్టోబర్3 వ తేదీకి మార్చాలని వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య,ముష్కే సమ్మయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ జాతిపిత మహాత్ముడైన గాంధీ జయంతి అక్టోబర్ 2న రావడం దసరా పండుగను అత్యంత వైభవంగా సింగరేణి ఉద్యోగులు జరుపుకొనుటకు ఇబ్బందిగా మారిందని పండుగ రోజున గనులపై మేకలతో మైసమ్మ పూజలు చేస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగరాదని భావోద్వేగంతో భక్తి పారవశ్యంతో కార్మికులు అమ్మవారిని పూజిస్తారని, పూజకు సంబంధించిన అవసరమైన ప్రధాన వనరులు అక్టోబర్ 2వ తారీఖున మహాత్మా గాంధీ జయంతి కారణంగా నిషేధించబడినవి అందువల్ల ఉద్యోగుల కోరికలను మన్నించి వెంటనే యాజమాన్యం దసరా పండుగ పిహెచ్డిని అక్టోబర్ 3వ తేదీకి మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య,జిఎం చర్చల ప్రతినిధులు రాచర్ల చంద్రమోహన్,ప్రసాద్ రెడ్డి, సంపత్,బద్రి బుచ్చయ్య,ఫిట్ కార్యదర్శులు దాడి రాజయ్య, మురళి చౌదరి,గుడిగంటి నర్సింగ్ రావు,మారుపెల్లి సారయ్య,నవీన్ రెడ్డి,మోతే లచ్చన్న,కుమారస్వామి,ఆడెపు మల్లికార్జున్,ఎడ్ల సమ్మయ్య,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్29 (జనం సాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.అనంతరం ఇటీవలి నిర్మల్ జిల్లాకు జల్ సంచాయ్-జన భాగిధారి కార్యక్రమంలో అవార్డు లభించినందున,అధికారులను కలెక్టర్ అభినందించారు.భవిష్యత్తులో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, మరిన్ని అవార్డులు సాధించి,జిల్లా పేరును దేశవ్యాప్తంగా నిలపాలని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి,ఎన్నికల నియమవళి ముగిసె వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.కోడ్ ముగియగానే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని తెలిపారు.అధికారులంతా ఎన్నికల కోడ్ ను తప్పనిసరి పాటించాలని తెలిపారు.ఎలక్షన్ కోడ్ జిల్లాలో పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక



**కాసిపేట సెప్టెంబర్ 29 ( జనం సాక్షి ):** మందమరి మోడల్ స్కూల్ ఇంటర్ సెకండియర్ చదువుతున్న పి మణిదీప్ జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు మంచిర్యాల జిల్లా డిఐఈఓ కే అంజయ్య, మరియు ఎస్. జి. ఎఫ్ సెక్రటరీ బాబురావు తెలిపారు. జనగాంలో గత 25, 26,27 తేదీలలో జరిగిన 69 వ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఈ పోటీలో పాల్గొన్నారు అక్టోబర్ రెండు నుండి 12 వ తేదీ వరకు శ్రీనగర్ లో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలో మణిదీప్ పాల్గొంటారని తెలియజేశారు. ఒలంపిక్ అసోసియేషన్ ఫుట్ బాల్ సెక్రెటరీ పిన్నిటి రఘునాథ్ రెడ్డి, శేఖర్, మణిదీప్ ను అభినందించారు, ఫుట్ బాల్ కోచ్ గా గాలి పెల్లి సురేందర్, వ్యవహరించనున్నట్లు తెలిపారు

## బతుకమ్మ, దసరా వేడుకలకు సౌకర్యాలు కల్పించాలి



ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్29(జనంసాక్షి) ఖానాపూర్ మున్సిపాలిటీ లో నిర్వహించనున్న బతుకమ్మ, దసరా వేడుకలకు అధికారులు సౌకర్యాలు కల్పించాలని బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు గుంతలు పడి అధ్వానంగా ఉన్నాయని వాటిని వెంటనే మొరంతో నింపాలని అన్నారు. ఆయా కాలనీలో వీధి దీపాలు వెలుగకపోవడంతో బతుకమ్మ ఆడే మహిళలకు ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వెంటనే ఆయా కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు దుర్గాదేవి నిమజ్జనాలు, బతుకమ్మ నిమజ్జనాలకు రహదారులు గుంతలుగా మారడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 29, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో అనారోగ్య కారణాలతో మరణించిన పలు కుటుంబాలను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరామర్శించారు. 30వ వార్డు మహ్మద్ ఖాసీం బస్తీలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సింగ్ కూతురు అనారోగ్యంతో మరణించగా శంకర్ సింగ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన కూతురు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శంకర్ సింగ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు. అనంతరం 15వ వార్డులో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నూరి ఓదెలు అనారోగ్యంతో మరణించగా ఓదెలు కుమారుడు వెంకటేష్ ను పరామర్శించారు. ఓదెలు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. 20వ వార్డులో కాంగ్రెస్ నాయకుడు మత్తమారి శ్రీనివాస్ అత్తమ్మ మరణించగా మత్తమారి శ్రీనివాస్ ను పరామర్శించారు. 5వ వార్డులో కాంగ్రెస్ నాయకుడు మొగురం కన్నయ్య తల్లి మరణించగా మొగురం కన్నయ్యను పరామర్శించి ఆయా కుటుంబాలకు మనోధైర్యం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏసమస్య వచ్చినా అండగా ఉంటానని అన్నారు.